అక్షర దర్బార్
voice of the people
www.aksharadarbar.com
వెల ₹5
గురువారం 12, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :263 | పేజీలు :04

టోల్ ఫ్రీ నెంబర్ 18004425115

- ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి ఏర్పాటు
- 16వ తేదీ నుంచి అందుబాటులోకి ..
- సందేహాలు నివృత్తి .. ఫిర్యాదుల స్వీకరణకు అధికారులు సిద్ధం

02

14న జాతీయ మెగా లోక్ అదాలత్

- కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

03

ప్రతి నెల రూ.4 లక్షలు!

ఏనుమాముల ఎంఎల్ఎస్ పాయింట్ తూకం ఆమ్‌దాన్ !

పౌర సరఫరాలశాఖలో కొందరు అధికారులు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)కు చీడ పురుగుల్లా మారుతున్నారు. అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. తమ సిబ్బందితో కలిసి అందినకాడికి దండుకుంటున్నారు. పర్సంటేజీల లెక్కన పంచుకుంటున్నారు. ముఖ్యంగా మండల్ లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాంల వద్ద అక్రమ దందాకు అడ్డూ అదుపులేకుండా పోతోంది. అలాంటి అవినీతి బాగోతం వరంగల్ జిల్లాలోని ఏనుమాముల గోడౌన్‌లో వెలుగుచూసింది. ఇక్కడి ఎంఎల్ఎస్ పాయింట్ కరప్షన్‌కు కేరాఫ్‌గా మారిపోయింది. గోదాంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ అధికారి తమ గోదాం పరిధిలో రేషన్ డీలర్లకు ఇచ్చే పీడీఎస్ నుంచి క్వింటాల్‌కు సుమారు రెండు కిలోల పైచిలుకు వరకు కోతపెడుతున్నట్లు తెలిసింది. తూకం వేయకుండానే రేషన్ డీలర్ నుంచి బియ్యం నొక్కేస్తూ మార్కెట్‌కు తరలించి క్యాష్ చేసుకుంటున్నారు. అంతేకాక సన్న బియ్యానికి క్వింటాల్‌కు రూ. 400 చొప్పున రేషన్ డీలర్ నుంచి వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రశ్నిస్తే తాము ఎక్కడ దొరికిపోతామో అని, వేధింపులు ఉంటాయని భావించిన డీలర్లు సైలెంట్‌గా సరుకు తీసుకెళ్తున్నట్లు సమాచారం. ఇలా అక్రమార్జన ద్వారా ఈ ఒక్క గోడౌన్ నుంచే నెలకు సుమారు రూ. 4 లక్షలు... ఏడాదికి కోట్లల్లో ఆర్జిస్తున్నట్లు సమాచారం. గోడౌన్‌లో పనిచేసే సిబ్బంది మొదలుకొని ఉన్నతాధికారుల వరకు ఈ దాందాలో వాటాలు పంచుకుంటున్నట్లు తెలుస్తోంది.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

- ఈ గోదాం ద్వారా 190 రేషన్ షాపులకు నెలనెలా 1900 టన్నుల రైస్ ..
- తూకం వేయకుండానే బ్యాగుల లెక్కన రేషన్ డీలర్లకు బియ్యం అందజేత
- బస్తాకు సగటున కిలో.. క్వింటాల్‌కు 2 కిలోల చొప్పున రైస్ నొక్కేస్తున్న వైనం
- తద్వారా గోదాం వద్ద మిగులుతున్నవి 380 క్వింటాళ్లు.. ఈ లెక్కన ఏటా దాదాపు కోట్లల్లో అక్రమార్జన
- గోదాంలోని ఓ అధికారి మొదలుకొని ఉన్నతాధికారుల వరకు పంపకాలు పౌరసరఫరాల శాఖలో అంతులేని అక్రమాలు

జమిలికి జై..

- వన్ నేషన్-వన్ ఎలక్షన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం
- ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు !
- తమ ఎంపీలకు విప్ జారీచేసిన బీజేపీ, కాంగ్రెస్..
- లోక్‌సభ నుంచి అసెంబ్లీల వరకు ఒకేసారి ఎన్నికలు

03

- అబూజ్‌మడ్ అడవుల్లో మరోసారి కాల్పుల మోత
- పక్కా సమాచారంతో భద్రతా బలగాల యాక్షన్
- ఘటనా స్థలంలో భారీగా ఆయుధాల స్వాధీనం

ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో మరోసారి కాల్పుల మోత మోగింది. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను భద్రతా బలగాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందిన సంగతి తెలిసిందే. -అక్షరదర్బార్, ములుగు

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

12 మంది మావోయిస్టులు మృతి

02

గురువారం
12.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

టోల్ ఫ్రీ నెంబర్ 1800425115

- ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి ఏర్పాటు
- 16వ తేదీ నుంచి అందుబాటులోకి ..
- సందేహాలు నివృత్తి .. ఫిర్యాదుల స్వీకరణకు అధికారులు సిద్ధం

అక్షరదర్బార్, హనుమకొండ : ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి సందేహాలు నివృత్తి చేసేందుకు, ఫిర్యాదుల స్వీకరణకు సంబంధించిన వివరాల కోసం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ 180042 5115ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈనెల 16వ తేదీ నుండి ఈ టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి వస్తుందని, అన్ని పని దినాల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంద న్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.

బ్యాంక్ ఉద్యోగికి టోకరా..

- రూ.1.15 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

అక్షరదర్బార్, తొర్రూరు: సైబర్ నేరగాళ్ల మోసానికి ఓ బ్యాంకు ఉద్యోగి గురయ్యాడు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ఈ ఘటన జరిగింది. స్థానిక పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగిగా పని చేస్తున్న ప్రతాప్ అకౌంట్ నుంచి రూ. లక్ష 15 వేలను సైబర్ నేరగాళ్లు కాజేశారు. విషయం తెలుసుకున్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు ప్రతాప్ బ్యాంక్ అకౌంట్ వివరాలను ఎలా సంపాదించారన్న విషయం ఇంకా తెలియ రాలేదు.

- ఈ గోదాం ద్వారా 190 రేషన్ షాపులకు నెలనెలా 1900 టన్నుల రైస్ ..
- తూకం వేయకుండానే బ్యాగుల లెక్కన రేషన్ డీలర్లకు బియ్యం అందజేత
- బస్తాకు సగటున కిలో.. క్వింటాల్ కు 2 కిలోల చొప్పున రైస్ నొక్కేస్తున్న వైనం
- తద్వారా గోదాం వద్ద మిగులుతున్నవి 380 క్వింటాళ్లు..
- ఈ లెక్కన ఏటా దాదాపు కోట్లల్లో అక్రమార్జన
- గోదాంలోని ఓ అధికారి మొదలుకొని ఉన్నతాధికారుల వరకు పంపకాలు
- పౌర సరఫరాల శాఖలో అంతులేని అక్రమాలు

ప్రతి నెల రూ.4 లక్షలు!

ఏనుమాముల ఎంఎల్ఎస్ పాయింట్ తూకం ఆమ్దాన్ !

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : పౌర సరఫరాలశాఖలో కొందరు అధికారులు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)కు చీడ పురుగుల్లా మారుతున్నారు. అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. తమ సిబ్బందితో కలిసి అందినకాడికి దండుకుంటున్నారు. పర్సంటేజీల లెక్కన పంచుకుంటున్నారు. ముఖ్యంగా మండల్ లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాంల వద్ద అక్రమ దందాకు అడ్డూ అదుపులేకుండా పోతోంది. అలాంటి అవినీతి బాగోతం వరంగల్ జిల్లాలోని ఏనుమాముల గోడౌన్‌లో వెలుగుచూసింది. ఇక్కడి ఎంఎల్ఎస్ పాయింట్ కరప్షన్‌కు కేరాఫ్‌గా మారిపోయింది. గోదాంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ అధికారి తమ గోదాం పరిధిలో రేషన్ డీలర్లకు ఇచ్చే పీడీఎస్ నుంచి క్వింటాల్‌కు సుమారు రెండు కిలోల పైచిలుకు వరకు కోతపెడుతున్నట్లు తెలిసింది. తూకం వేయకుండానే రేషన్ డీలర్ నుంచి బియ్యం నొక్కేస్తూ మార్కెట్‌కు తరలించి క్యాష్ చేసుకుంటున్నారు. అంతేకాక సన్న బియ్యానికి క్వింటాల్‌కు రూ. 400 చొప్పున రేషన్ డీలర్ నుంచి వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రశ్నిస్తే తాము ఎక్కడ దొరికిపోతామో అని, వేధింపులు ఉంటాయని భావించిన డీలర్లు సైలెంట్‌గా సరుకు తీసుకెళ్తున్నట్లు సమాచారం. ఇలా అక్రమార్జన ద్వారా ఈ ఒక్క గోడౌన్ నుంచే నెలకు సుమారు రూ. 4 లక్షలు... ఏడాదికి కోట్లల్లో ఆర్జిస్తున్నట్లు సమాచారం. గోడౌన్లో పనిచేసే సిబ్బంది మొదలుకొని ఉన్నతాధికారుల వరకు ఈ దాందాలో వాటాలు పంచుకుంటున్నట్లు తెలుస్తోంది.

ప్రతినెల 1900 టన్నుల బియ్యం..

వరంగల్ జిల్లాలో మొత్తం 509 రేషన్ షాపులుండగా, వరంగల్, నర్సంపేట, వర్ధన్నపేట మూడు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా పీడీఎస్ బియ్యం రేషన్ డీలర్లకు సరఫరా చేస్తున్నారు. అక్కడి నుంచి మొత్తం 41,0017 టన్నుల పీడీఎస్ రైస్‌ను కార్డుదారులకు ప్రతినెల పంపిణీ చేస్తున్నారు. ఏనుమాములలోని ఎంఎల్ఎస్ పాయింట్ నుంచే ప్రతినెల 1900 టన్నుల రేషన్ బియ్యం ఖిలా వరంగల్, వరంగల్, గీసుగొండ మండలాల్లోని 190 రేషన్ షాపులకు సరఫరా చేస్తున్నారు. రైస్ మిల్లుల నుంచి తూకం వేసి గోడౌన్ కు తరల◌ిస్తుండగా.. ఇక్కడ మాత్రం ఎలాంటి తూకం వేయకుండానే రేషన్ డీలర్లకు బస్తాలను సరఫరా చేస్తున్నారు. అందులో 50 కిలోల బస్తాకు తక్కువలో తక్కువ కిలో.. అదేవిధంగా క్వింటాల్‌కు రెండు కిలోల చొప్పున తరుగు మిగులుతోంది. దీంతో సుమారు 380 క్వింటాళ్ల బియ్యం మిగులుతుండగా మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కిలోకు రూ. 10 నుంచి 12 వరకు బయట విక్రయిస్తూ రూ. 4 లక్షల వరకు అక్రమంగా దండుకుంటున్నట్లు తెలుస్తోంది.

అక్షరాల రూ. 4 లక్షలు !

ఇతర వ్యవహారాలు పక్కన పెడితే కేవలం తూకం వేయకుండా రేషన్ డీలర్లకు పీడీఎస్ రైస్ ఇవ్వడం ద్వారానే ప్రతి నెలా ఒక్క ఏనుమాముల గోడౌన్‌లోనే అక్షరాల రూ. 4 లక్షలు అక్రమంగా ఆమ్దాన్ పొందుతున్నట్లు సమాచారం. ఈ లెక్కన ఏడాదిలో రేషన్ డీలర్లకు సరఫరాచేసే సన్నబియ్యంలో కమిషన్‌తోపాటు మిగులు బియ్యం ద్వారా రూ. కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ దందాలో గోడౌన్ అధికారి కీలకంకాగా.. సివిల్ సప్లై శాఖలోని ఉన్నతాధికారుల వరకు వాటాలు పొందుతున్నట్లు సమాచారం. ఇదంతా తెలిసినప్పటికీ తమను వేధింపులకు గురిచేస్తారని, షాపులపై దాడులు చేస్తారన్న భయంతో రేషన్ డీలర్లు నోరు మెదపడంలేదు. అంతేగాక తాము నష్టపోకుండా ఆ భారాన్ని సామాన్య ప్రజలపై మోపుతున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద అవినీతి బాగోతం జిల్లాస్థాయి అధికారులకు తెలిసినప్పటికీ వారు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండటం గమనార్హం. అంతా కలిసి చివరకు రేషన్ కార్డుదారులకు పీడీఎస్ రైస్ తగ్గించి ఇస్తూ అదనపు ఆమ్దాన్ కూడబెట్టడంలో పోటీపడుతున్నారు.

రైతులకు బేడీలా ?

- అంత అవసరం ఏమొచ్చింది ?
- అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్

అక్షరదర్బార్, హైదరాబాద్: లగచర్ల దాడి కేసులో నిందితుడు ఈర్యా నాయక్‌కు ఛాతీ నొప్పి రాగా... అతనిని జైలు నుంచి ఆసుపత్రికి తరలించే సమయంలో చేతికి బేడీలు వేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈర్యా నాయక్ సంగారెడ్డి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. జైల్లో వైద్య పరీక్షల సమయంలో అతనికి ఛాతిలో నొప్పి వచ్చింది. దీంతో అతనిని తొలుత సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ రైతుకు గుండెపోటు రావడంతో పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించారు. నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో అతనికి చికిత్స అందిస్తున్నారు. కాగా ఈర్యా నాయక్‌కు బేడీలు వేసి తీసుకుపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆరా తీశారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఈర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.

12 మంది మావోయిస్టులు మృతి

- ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్
- అబూజ్‌మడ్ అడవుల్లో మరోసారి కాల్పుల మోత
- పక్కా సమాచారంతో భద్రతా బలగాల యాక్షన్
- ఘటనా స్థలంలో భారీగా ఆయుధాల స్వాధీనం

అక్షరదర్బార్, ములుగు: ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో మరోసారి కాల్పుల మోత మోగింది. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను భద్రతా బలగాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక–ఐలాపూర్ అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందిన సంగతి తెలిసిందే.

ఢిల్లీలో రేవంత్ రెడ్డి

- రెండ్రోజులపాటు అక్కడే బస
- కాంగ్రెస్ అధిష్ఠానంతోపాటు కేంద్ర మంత్రులతో కీలక భేటీలు
- రాజధానిలోనే డిప్యూటీ సీఎం భట్టి..
- ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కేంద్ర పెద్దలతో చర్చలు
- మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం, నామినేటెడ్ పోస్టుల భర్తీపై హైకమాండ్‌తో మంతనాలు

అక్షరదర్బార్, న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. బుధవారం రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో ఓ వివాహ వేడుకకు హాజరైన సీఎం ఇవాళ దేశ రాజధానికి చేరుకున్నారు. రెండ్రోజులపాటు అక్కడే పర్యటించనున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానంతో పాటు కేంద్ర మంత్రులతో కీలక భేటీలు నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి రాత్రికి పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశం కానున్నారు. చర్చల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన పనులపై సుదీర్ఘంగా చర్చించనున్నారు.

అధిష్ఠానంతో చర్చలు..

ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పెద్దలను సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఏడాది పాలనలో సాధించిన రాష్ట్ర ప్రగతిపై ఆయన కాంగ్రెస్ అధిష్ఠానానికి సమగ్ర నివేదిక ఇవ్వనున్నట్లు సమాచారం. మరోవైపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. సీఎంతో కలిసి పలువురు కేంద్ర మంత్రులకు వినతిపత్రాలు అందించనున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కేంద్ర పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి కేటాయించిన కోటా నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా.. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం, నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించనున్నట్లు సమాచారం.

జమిలికి జై..

- వన్ నేషన్-వన్ ఎలక్షన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం
- ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు !
- తమ ఎంపీలకు విప్ జారీచేసిన బీజేపీ, కాంగ్రెస్..
- లోక్‌సభ నుంచి అసెంబ్లీ వరకు ఒకేసారి ఎన్నికలు

అక్షరదర్బార్, న్యూఢిల్లీ : జమిలి ఎన్నికలకు సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. 'ఒకే దేశం- ఒకే ఎన్నికలు' బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం జరిగిన కేబినెట్ భేటీలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ డ్రాఫ్ట్ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో 13, 14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరు కావాలని తమ ఎంపీలకు బీజేపీ, కాంగ్రెస్ విప్ జారీ చేశాయి. కాగా.. పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో జమిలి ఎన్నికలకు సంబంధించిన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. దీనికి కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబరులోనే పచ్చజెండా ఊపింది. తాజాగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర కేబినెట్ జమిలి బిల్లుకు ఆమోదం తెలిపింది.

ఒక్కసారే ఎన్నికలు..

జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టి పెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.

మార్కెట్ చైర్మన్ ను కలిసిన మాజీ చైర్మన్

అక్షర దర్బార్, కేసముద్రం : ఇటీవల కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలను స్వీకరించిన గంట సంజీవరెడ్డిని మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ మార్కెట్ కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ ను శాలువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడు తూ...మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి పరిచే దుకు కృషి చేయాలన్నారు. మార్కెట్లో దళారీ వ్యవస్థ ను లేకుండా చూడాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చూసుకోవాలని కోరారు.

ఏసీపీని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్

అక్షర దర్బార్, పరకాల : పరకాల నూతన ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన చిర్ర సతీష్ బాబును సందర్భంగా గురువారం పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు మున్సిపల్ కౌన్సిలర్స్ పసుల లావణ్య రమేష్, ఏకు రాజు, నాయకులు మునిగంటి విష్ణువ ర్ధన్ లు కలిశారు.

క్లీనింగ్ తోనే సరిపెడుతారా? శాశ్వత పరిష్కారం చూపుతారా?

- మురుగు కాల్వను శుభ్రం చేసిన సిబ్బంది
- అధికారులకు థ్యాంక్స్ చెప్పిన కాలనీవాసులు
- అక్షర దర్బార్ ఎఫెక్ట్

శుభ్రం చేస్తున్న సిబ్బంది

అక్షర దర్బార్,కాటారం : కాటారం మండలకేంద్రంలో వివక్షకు గురువుతున్న కాలనీవాసుల ఆవేదన తీరుపై అక్షర దర్బార్లో బుధవారం కథనం వెలువెడిన విషయం విధితమే.ఈ నేపథ్యంలో స్పందించిన అధికారులు కేడీసీసీ బ్యాంక్ ఎదురుగా ఉన్న కాలనీలో మురుగు కాల్వను క్లియర్ చేయించారు. డ్రైనేజీ సిస్టం లేక మురుగు నీరు రోడ్డుపైన పారుతుండడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నట్లు వచ్చిన వార్త కథనం మేరకు అధికారులు సిబ్బందితో గురువారం శుభ్రం చేయించారు. కాగా ఈ క్లీనింగ్ ప్రక్రియ తరుచూ ఉంటుందా లేక పేపర్లలో వచ్చినప్పుడు మాత్రమే ఉంటుందా అనే కోణంలో కాలనీ వాసులు చర్చించుకోవడం గమనార్హం. ప్రస్తుత చర్యగా మురుగు కాల్వలను శుభ్రం చేస్తున్నప్పటికీ కాలనీలో శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. డ్రైనేజీ క్లియరెన్స్ పై సంబంధిత అధికారులకు కాలనీవాసులు థ్యాంక్స్ చెబుతున్నారు. కాగా, కాటారం మెయిన్ సెంటర్ కు అతిసమీపంలో ఉన్న గల్లీకి సీసీ రోడ్డు వేయించండి సార్ అంటూ కాలనీవాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు కరుణించి తమ కాలనీకి సీసీ రోడ్డు, డ్రైనేజీ సిస్టం ఏర్పాటుచేయాలని కోరారు.

108 సేవలను వినియోగించుకోవాలి..

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అంబులెన్స్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్, పరకాల : 108 సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించి మండల కేంద్రంలో మండలానికి ప్రభుత్వం నుండి మంజూరైన 108 అంబులెన్స్ సర్వీస్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన అంబులెన్స్ సర్వీసును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచామన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలిత దేవి, ఆర్డీఓ డాక్టర్ నారాయణ, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

14న జాతీయ మెగా లోక్ అదాలత్

* కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి
* వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: ఈనెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ... క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబపరమైన, వైవాహిక జీవితానికి సంబంధించిన, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీపడే అవకాశం ఉంటుందన్నారు. రాజీయే రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవరైనా తమ కేసుల్లో రాజీ కోసం పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని సీపీ పేర్కొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

బీటీ రోడ్డు నిర్మాణంలో
నాణ్యతకు తిలోదకాలు..

- ఇలా అయితే రోడ్డు బీటలు వారదా..?
- ఆర్అండ్ బీ, క్వాలిటీ కంట్రోల్ అధికారులెక్కడ..?
- నాణ్యత పాటించని కాంట్రాక్టర్

అక్షర దర్బార్, కేసముద్రం : గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం ఎంత మెరుగ్గా ఉంటే అంత సులువుగా రవాణా సాగడంతో పాటు రైతులు పండించిన పంటలకు ఇతర సౌకర్యాలకు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందనే వాస్తవం.అయితే గడిచిన కేసీఆర్ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా..వ్యవహరిస్తూ వారు ఆడింది ఆట,పాడింది పాటగా చేసిన పనులకు ఎక్కడ పరిశీలన లేకపోవడం,నాణ్యత ప్రమాణాలు పాటించుకోకపోవడంతో కోట్లల్లో ప్రజాధనం పూర్తిగా దుర్వినియోగం అయిందని విమర్శలు సైతం వినిపించాయి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏడాది రోడ్ల నిర్మాణాలకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తూనే ఉంటుంది.ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో నిర్మించాల్సిన రోడ్లు,నాణ్యత ప్రమాణాలు లేకపోవడంతో ఆరు నెలల నుంచి ఏడాది వరకు ఐనా ఉంటుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి రహదారులపై కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కోట్లాది రూపాయలను వెనకేసుకుంటున్నారు.ప్రజలకు ఎల్లకాలం ఉండే విధంగా నిర్మించాల్సిన రోడ్డును మూడ్నాళ్ల ముచ్చటగానే నిర్మించి చేతులు దులుపుకుంటున్నారు.అచ్చం ఇలాంటి ఘటనే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో చోటు చేసుకోవడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.వివరాల్లోకి వెలితే...కేసముద్రం మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి ఇంటికన్నె గ్రామ శివారు వరకు బీటీ రోడ్డును నిర్మించాలని గత ప్రభుత్వం 14.6 కోట్ల రూపాయలను మంజూరు చేసింది.మండల కేంద్రానికి చెందిన ఓ బడా లీడర్ కాంట్రాక్ట్ దక్కించుకుని అధికారుల అండదండలతో బీటీ రోడ్డును నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం పాటించకుండా నామమాత్రంగా రోడ్డు వేసి చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.రూ.14 కోట్ల పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చినట్లు స్పష్టంగా తెలుస్తుంది.పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి ఇంటికన్నె గ్రామ శివారు వరకు 12 కిలోమీటర్ల బీటి రోడ్డు నిర్మాణం జరుగుతుంది. పనులు ఏడాదిగా కొనసాగుతుండడంతో కాంట్రాక్టర్ తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.

- పనుల్లో నాణ్యత లోపం...??

బీటి రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించడం లేదని ఆరోపణలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.12 కిలోమీటర్లలో బిటి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు.తొలుత మట్టిపై 40 ఎంఎం కంకరతో మొదట నిర్మిస్తున్నారు.రహదారి పటిష్టతకు ఇదే ఆధారం.అయితే ఈ పనుల్లోనే నాణ్యతను గాలికి వదిలేసినట్లు తెలుస్తుంది.బీటి రోడ్డు నిర్మాణం నిబంధనల ప్రకారం జరగాలి.రోడ్డు నిర్మాణానికి కలపాల్సిన మెటీరియల్ బ్యాచ్ మిక్సింగ్ ప్లాంట్ నుండి వాడాలి కానీ కాంట్రాక్టర్ డ్రమ్ మిక్సింగ్ నుంచి మెటీరియల్ ని తీసుకొచ్చి రోడ్డును నిర్మిస్తున్నారు.బ్యాచ్ మిక్సింగ్ కు డ్రమ్ మిక్సింగ్ కు సుమారు 25 నుంచి 30 వేల వరకూ తేడా ఉంటుంది.బ్యాచ్ మిక్సింగ్ తో పోల్చుకుంటే డ్రమ్ మిక్సింగ్ నాణ్యతలో చాలా తక్కువగా ఉంటుంది.ఇది ఎంత మాత్రం నాణ్యత కాదని భవిష్యత్తులో రోడ్డు నిల్వదనే అభిప్రాయాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి.ఈ విషయం అధికారుల దృష్టికి రాకపోగా క్వాలిటీ కంట్రోల్ సెల్ కూడా పట్టించుకోకవడం అనేక అనుమానాలకు దారితీస్తుంది 14 కోట్లతో పటిష్టంగా నిర్మించాల్సిన రహదారికి చేస్తున్న పనులు చూస్తే కనీసం సగం నగదును కూడా వెచ్చించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలకు పూనుకోకపోవడంతో అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు వెలువడుతున్నాయి.గుత్తేదారుడుని ఇలానే వదిలేస్తే ప్రజలు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి రహదారి నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనం పరిశీలన

అక్షర దర్బార్, నర్సింహుల పేట : నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో మండల అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది కావాలని ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల్లో తనిఖీల పేరిట వచ్చి ప్రభుత్వ విద్యను అబాసుపాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం హాస్టళ్లలో మెస్ చార్జీలను పెంచి భోజనంలో నాణ్యత పెంచిందని అన్నారు.

నాపై నమోదైన కేసు కొట్టివేయండి

- హైకోర్టులో అల్లు అర్జున్ పిటిషన్

అక్షర దర్బార్, హైదరాబాద్: చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ సినీ హీరో అల్లు అర్జున్ హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలు చేశారు. 'పుష్ప–2' ప్రీమియర్ షో సందర్భంగా ఈ నెల 4న సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన ఘటనలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, మహిళ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ.. మృతురాలి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం అర్జున్ ఇది వరకే ప్రకటించారు.

గ్యాస్ సిలిండర్ల దొంగ అరెస్ట్

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండలంలో గ్యాస్ సిలిండర్లు దొంగతనం చేసిన వ్యక్తిని మహదేవపూర్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన చీలం పవన్ కుమార్ గత కొంతకాలంగా గ్యాస్ సిలిండర్లు దొంగతనం చేస్తున్నాడని కాగా మండల కేంద్రానికి చెందిన ఆడప లక్ష్మీనారాయణ ఇంట్లో సిలిండర్లు చోరీ కాగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు నిందితుని గుర్తించి అతని వద్దనుండి ఆరు గ్యాస్ సిలిండర్లు రికవరీ చేసి పంచుల సమక్షంలో కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై వివరించారు.

నిందితుడిని పట్టుకున్న పోలీసులు

పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మహాదేవపూర్ 108 వాహనానికి చెందిన డ్రైవర్ గుండ ప్రవీణ్ తన మొబైల్ పోగొట్టుకోగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఎస్సై పవన్ కుమార్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ను గుర్తించి వెంటనే బాధితుడికి అందించారు. మొబైల్ ను గుర్తించడంలో కృషిచేసిన కానిస్టేబుల్ చంద్రమోహన్ ఎస్సై పవన్ కుమార్ కు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ నెల 14న లోక్ అదాలత్

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎస్సై మాలోత్ సురేష్

ఈ నెల 14వ తేదీన కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని నర్సింహులపేట ఎస్సై మాలోత్ సురేష్ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. క్షనికావేశంలో, చెప్పుడు మాటలు వ్యసనాలకు విని,చెడు బానిసలై, తొందరపాటు నిర్ణయాలతో కేసులు పెట్టుకొని ఏళ్ళు, నెలల తరబడి కోర్టు కేసుల చుట్టు తిరుగుతున్నవారికి కోర్టు చక్కటి అవకాశం కల్పించింది అన్నారు. కేసులు పెట్టిన వారు, శిక్ష అనుభవిస్తున్నవారు ఇరు వర్గాల సమ్మతితో రాజీ చేసుకోవాలి అనుకునేవాళ్లు ఈ నెల నుండి 14 వరకు పోలీసు స్టేషన్ గానీ, కోర్టుకి గానీ హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, అట్టి కేసులను పూర్తిగా కొట్టివేయడం జరుగుతుంది అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, భూతగాదాలు, భార్యభర్తల, చిన్నచిన్న దొంగతనాలు, అక్రమ ఇసుక, మట్టి, కట్టెలు, మద్యం మరియు ఇతర రవాణా, పేకాట తదితర కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా కొట్టివేసుకునే అవకాశం ఉంది కాబట్టి ఇట్టి అవకాశాన్ని మండల పరిధి లోని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు అన్నారు. రాజీ కుదుర్చుకోవాలి అనుకునేవాళ్లు ఫిర్యాదుదారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్ గానీ, కోర్టుకి గానీ రావాలి అన్నారు.